RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 240   మంగళవారం, జనవరి 13 2026 ,   పేజీలు - 8   వెల : 3/-




# దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే ఆర్థిక సాయం చేస్తాం



**హైదరాబాద్ :** దివ్యాంగులకు మానవీయకోణంలో సహకారం అందిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లతో దివ్యాంగులకు పరికరాలు అందించామని తెలిపారు. ప్రజాభవన్ లో బాల భరోసా పద కాన్ని ప్రారంభించారు. కుటుంబసభ్యులను ఆదరించినట్లు దివ్యాంగులను చూస్తున్నామని, ప్రభుత్వం వారి కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమమే ఉదాహరణ అని అన్నారు. దివ్యాంగులను దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ఉద్యోగాలు ఇస్తామని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుని దివ్యాం గులు ఎదగాలని తెలిపారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు స్ఫూర్తి జైపాల్‌రెడ్డి అని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం : ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని సీఎం గుర్తు చేశారు. కార్పొరేషన్‌లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలని, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకునే అవకాశం ఇవ్వాలని, ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట ప్రభు త్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తా మని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తు_న్నామని అన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులపై బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని ప్రశ్నిం చారు.ప్రభుత్వానికి ధర్మగంట ఉంటుంది – ఎవరు కొట్టినా వింటాం : రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరికీ వైద్యం అందించాలనేదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సమాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుందని అన్నారు. 100 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిగిందని గుర్తు చేశారు. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలని, తమ ఒత్తిడితోనే కేంద్రం కులగణన చేస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ధర్మగంట ఉంటుందని, ఎవరు కొట్టినా వింటానని వెల్లడించారు. ఎక్కడికి వెళ్తే సమస్యలు పరిష్కారమవుతాయో ప్రజలకు తెలుసునని, సమస్యలు పరిష్కరించే వ్యవస్థలను నిర్మించామని వివరించారు.

# అందుకే ఉపాధి హామీ పథకం పేరు మార్పు



**హైదరాబాద్, జనవరి 12:** ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.మన్రేగా పథకం.. ఇకపై వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ(వీబీ–జీ రామ్ జీ) పేరుతో కొనసాగనుందని కిషన్ రెడ్డి తెలిపారు. వీబీ–జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పోలవరం-నల్లమల సాగర్ వివాదం

## -సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ



**ఢిల్లీ:** సుప్రీంకోర్టులో పోలవరం–నల్లమల సాగర్ ప్రాజెక్టుపై దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీంతో పిటిషన్ డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించారు. అంతకుముందు నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కాగా, తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్ వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని న్యాయస్థానం సూచించింది. సూట్ దాఖలు చేస్తే గోదావరి నది పరీవాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి వస్తాయని ధర్మాసనం పేర్కొంది. ఇంకా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు కూడా వినాల్సి ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.మా వాదనలు వినిపించాం : ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేసినట్లు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి దిల్లీలో మీడియాతో తెలిపారు. ఆర్టికల్ 131 రూపంలో రావాలని సీజేఐ సూచించారన్న మంత్రి ఉత్తమ్, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని న్యాయస్థానం చెప్పిందన్నారు. సీజేఐ సూచన మేరకు పిటిషన్ ఉపసంహరించుకున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ వాదనలు బలంగా వినిపించినట్లు తెలిపారు. గత సోమవారం కూడా విచారణ జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం తరఫున తమ వాదనలు వినిపించినట్లు చెప్పారు. గత సోమవారం ఇచ్చిన వాదనలకు అదనంగా ఇవాళ మరికొన్ని వాదనలు వినిపించామని అన్నారు. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ఇందులో ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు.పోలవరం–నల్లమల సాగర్ వివాదం – సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ "సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారు. వారి సూచన మేరకు రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మా వాదనలు వినిపించాం. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం. ఏపీ ప్రభుత్వ ఉల్లంఘనలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయట్లేదని కూడా కోర్టుకు చెప్పాం" –ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి

## నగరంలో ఈ ఏడాది మొదటి వర్షం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో చలి చంపే స్తుంది. గత కొన్ని రోజులుగా కనిష్ట ఉష్ణోగ్ర తలు నమోదవుతు న్నాయి. చలి తీవ్రతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉద యం పూట రహదారులపై విజిబిలిటీ తగ్గిపో తోంది. చలి, పొగమంచు కారణంగా.. రోజు వారీ పనుల కోసమే ఉదయం బయటికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగు తాయని.భారత వాతావరణ శాఖ అంచ నా వేసింది.అయితే జనవరి 14, బుధవారం నాడు హైదరాబాద్‌లో 2026 సంవత్సరంలో తొలిసారిగా వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెదర్ రిపోర్ట్ అందుతుంది. తెలంగాణ వెదర్ మ్యాన్. ఖచ్చితమైన వాతావరణ అంచనా లకు పేరుగాంచిన టి. బాలాజీ తన ఎక్స్ హ్యాండిలేటెస్ట్ అప్ డేట్స్ పంచుకున్నాడు.

# రిజిస్ట్రేషన్ శాఖలో విప్లవాత్మక మార్పులు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ రూపురేఖలు త్వరలో పూర్తిగా మారిపోనున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పారదర్శకంగా మరియు అవినీతికి తావులేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ కార్యాలయాలను తలపించేలా 'సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను' నిర్మిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.దశల వారీగా అత్యాధునిక భవనాలు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణంలో రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు ప్రభుత్వం మూడు దశల్లో ఈ భవనాలను నిర్మించనుంది. మొదటి దశలో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో, రెండో దశలో జిల్లా కేంద్రాల్లో, ఆ తర్వాత నియోజకవర్గ కేంద్రాల్లో ఈ సమీకృత భవనాలు అందుబాటులోకి రానున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలో సోమవారం మంత్రి గారు ఈ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఈ భవనాలను నిర్మిస్తున్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్ల సహకారంతో వీటిని నిర్మిస్తుండడం గమనార్హం.ప్రజా సౌకర్యాలే ప్రాధాన్యం ఈ నూతన భవనాల్లో కేవలం అధికారులు మాత్రమే కాకుండా, కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల కోసం అన్ని రకాల వసతులు ఉంటాయి. ముఖ్యంగా మహిళలకు, పసిపిల్లల తల్లులకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి గచ్చిబౌలిలోని తొలి సమీకృత భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజిస్ట్రేషన్ శాఖను కేవలం ఆదాయం ఇచ్చే విభాగంగా కాకుండా, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌ను పండపెట్టి తొక్కి గెలుస్తాం



**మహబూబ్‌నగర్ :** బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు.కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ఫ్లైవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

# రైతన్నలు యూరియా తగ్గించి న్యాచురల్ ఫార్మింగ్ వైపు మళ్లాలి



**ఖమ్మం జిల్లా , జనవరి 12 :** పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. (సోమవారం) రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పురుగులమందులకు వ్యతిరేకం.తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు.డ్రోన్ల మీద అవగాహన కల్పించాలి. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# జర్మనీ ఛాన్స్‌లర్‌తో ప్రధాని మోదీ భేటీ

## - ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు



**గుజరాత్ :** భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో సమావేశమయ్యారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. గుజరాత్ రాజధాని గాంధీనగర్??లో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇందులో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్?, జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్, విదేశాంక కార్యదర్శి విక్రమ్? మిస్రీ పాల్గొన్నారు. వాణిజ్యం సహా పెట్టుబ డులు, శాస్త్ర, సాంకేతికం, విద్య, నైపుణ్యం, రక్షణ, భద్రత, పరిశోధన రంగాల్లో సంబంధాల బలోపే తంపై చర్చించారు.అంతకుముందు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి కైట్ ఫెస్టివల్‌ను మోదీ ఆరంభించారు. అనంతరం జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ప్రధాని మోదీ గాలిపటం ఎగురవేశారు. ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలను ఇరువురు నేతలు తిలకించారు. మెర్జ్‌తో కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన ప్రధాని మోదీ మహాత్మ గాంధీకి నివాళులర్పించారు.

# బొల్లారంలో వివేకానంద జయంతి వేడుకలులి



**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ బొల్లారం:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని బొల్లారం ఎనిమిదో వార్డులోని వివేకానంద కాలనీలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత టీ బాలసుందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువతను జాగృతం చేసి దేశ నిర్మాణానికి ప్రేరణనిచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద అని వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ధనుంజయ చారి, వై వి నర్సింగ్ రాజ్, శ్రీకాంత్, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, సీ. వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న వివేకానంద కాలనీ వాసులు.

# రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందిలి



**వస్తవ తెలంగాణాడైలీన్యూస్ కంటోన్మెంట్ /13.** మహిళలకు సంక్రాంతి కి చీరలిచ్చి సత్కరించడం సంతోషంగా ఉంది....సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.. కోట నీలిమ...సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు చీరలు పంచిన అభిషేక్ అడపా, షేక్ గౌస్ లు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వంలో మహిళల పాత్ర కీలకంగా ఉందని ,ప్రతి పథకం లోనూ ముందుగా వారికే అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బేగంపేట డివిజన్ పరిధిలోని పాటి గడ్డ పైగా ప్యాలెస్ లో శనివారం సనత్ నగర్ నియోజకవర్గం మాజీ ఏ బ్లాక్ అద్యక్షులు షేక్ గౌస్ ,యువ నాయకుడు అభిషేక్ అడపా ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ, సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ.. మహిళలు పండగపూట మంచి చీర ధరించి మహాలక్ష్మి లాగా ఉండాలనే ఉద్దేశంతో మహిళలకు చీరలు పంపిణీ చేసిన అభిషేక్ ,షేక్ గౌస్ లకు ప్రత్యేకంగాఅభినందనలు ,కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి మహిళలదే కీలకపాత్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు సంపూర్ణ గౌరవం దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలులోకి తీసుకు రావడం తో పాటు గ్యాస్ సిలిండర్ ధర తగ్గించిందన్నారు. సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్ మాట్లాడుతూ సంక్రాంతి సమయంలో అభిషేక్ గౌస్ లు చేపట్టిన చీరల (సారే) పంపిణీ కార్యక్రమాన్ని తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేసి సన్నబియ్యంఅందిస్తున్నారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలనువిస్మరించిందన్నారు. తమ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తుందన్నారు. షేక్ గౌస్, అభిషేక్ లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా డివిజన్ పరిధిలోని మహిళలకు చీరలు ఇచ్చి సత్కరించుకోవడం తమకె ంతో సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ కోట నీలిమ మార్గద ర్శకత్వంలో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను ముందు ముందు నిర్వహించనున్నట్లు తెలియజేశారు .ఈ సందర్భంగా కోట నీలిమ దీపక్ జాన్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గౌరపల్లి రమేష్, రమాదేవి, సి రాజేందర్, సలీంఖాన్, నసీరుద్దీన్ (అడ్డు) మహేష్ యాదవ్ ,చంద్రకళ, సువర్ణ ,రాధా, భవాని, సులేఖ, బుష్రా ,భవాని ,లలిత , మునీర్ తో పాటు వెయ్యి మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి



**వస్తావా తెలంగాణా డైలీ న్యూస్ 13/.**కంటోన్మెంట్ ప్రపంచ యువజన దినోత్సవం మరియు ఈ ప్రపంచానికి భారతీయ ఆధ్యాత్మికత ను సంస్కృతి సంప్రదాయాలను సనాతన హిందూ ధర్మం యొక్క ప్రాముఖ్యత గురించి ఈ ప్రపంచానికి తెలియజేసిన హిందూ ధర్మ పరిరక్షకులు శ్రీ స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓల్డ్ బోయినిపల్లి కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి జిల్లా కార్యదర్శి పప్పు పటేల్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ ,అమర్ గౌడ్ శేఖర్ హర్జీత్ సింగ్ శ్రీకాంత్ అజయ్ శ్రీహరి అనిల్ తదితరులు ఈ కార్యక్రమలో పాల్గొని ఘన నివాళి అర్పించి స్వామి వివేకానంద గారి ఆశయాలను నెరవేరుస్తామని నినదించడం జరిగింది

# హెచ్ ఎన్ జిమ్నాస్టిక్స్ అకాడమీ లో సీఐ దస్రునాయక్





**వస్తవ తెలంగాణా కంటోన్మెంట్ 13/.**చిన్నారులకు ప్రోత్సహించారు స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పథకాల పంట పథకాలు సాధించిన చిన్నారులు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన చిన్నారులు స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మూడవ జాతీయ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ ఛాంపియన్ ట్రోఫీలో 1వ టైటిల్ గెలుచుకొని ఛాంపియన్షిప్ ట్రోఫీని సాధించింది ఈ పోటీ 2025 డిసెంబర్ 27 నుండి 29 తమిళనాడు రాష్ట్రం సేలం నగరంలో జరిగింది ఎన్. విశ్వనాధం సువర్ణ, ఎన్. సదానంద్, ఎన్. ఎక్కనష్, ఎన్. దయా మై మరియు ఫ్యామిలీ ఎమ్.సుదీర్షన్ అనపూర్ణ మరియు ఫ్యామిలీ ఎమ్ విజయ్ స్వర్ణ మై మరియు ఫ్యామిలీ శ్రీనివాస్ హేమ మై ఈ పైన ఫ్యామిలీ సహకారంతో ప్రోగ్రాం సక్సెస్ చేసినందుకు ధన్యవాదములు ప్రెసిడెంట్ ఇస్మాయిల్ సార్ జనరల్ సెక్రెటరీ రాజాసింగ్ సార్ అడ్వైజర్ డేవిడ్ సార్ జిహెచ్ఎంసి జిమ్నాస్టిక్స్ కోచ్ హనుమాన్ నాయక్ లాలాపేట్ జయశంకర్ ఇండోర్ స్టేడియం సెయింట్ థెరస్సా హై స్కూల్ ఏ.ఎస్. రావు నగర్.ఇ సీ ఐ ల్ శ్రీ రామ్ యూనివర్సల్ స్కూల్ (గచ్చిబౌలి )సెయింట్ పీటర్స్ హై స్కూల్, జదీూజు బౌన్పల్లి సెయింట్ పాట్రిక్స్ హై స్కూల్ సికింద్రాబాద్.ఎక్స్గ్రీవేటీ జిమ్నాస్టిక్స్ ఒ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ సెంటర్, స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ మసాబ్ట్యాంక్ భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్, భారతీయ విద్యాభవన్స్ ఆత్మకూరి రామరావు స్కూల్, సియేట్ ఫెలిసి స్కూల్, జూబ్లీహిల్స్. శ్రీ సాయి రామ్ హై స్కూల్, డి.ఏ.వి. పబ్లిక్ స్కూల్, ప్రీమియా అకాడమీ, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్, శ్రీ సరస్వతి విద్యా మందిర్, టెక్సాస్ ఇంటర్నేషనల్ స్కూల్, టెక్సాస్ స్ప్రింగ్ హైస్కూల్ ఒ డిగ్రీ కళాశాల. అలియా ప్రభుత్వ కళాశాల.స్ప్రింగ్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ బండ్లగూడ నుండి స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ మాసబ్ ట్యాంక్. మెరీడియన్ హై స్కూల్ కోచ్చస్ : బ్రహ్మానంద ప్రసాద్. బాబు.హనుమాన్ నాయక్. సబన్న పూజారి. శేఖర్. సుబ్బారాయుడు. రవి. అక్షయ్.గారడీ భాగ్యయశ్వరి. కమల.సాయి నవీన్.సంతోష్.శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల అందజేత



**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ 13/.**నియోజకవర్గ పరిధిలోని సికింద్రాబాద్ మండలం లోని 17 మంది లబ్ధిదారుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్ గారితో కలిసి అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ పేదింటి కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా వివాహం చేసిన ప్రతి పేద కుటుంబానికి 1,00,116/- లను అందజేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరింత త్వరగా మంజూరు అవుతున్నాయని, ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందజేసి పేద ప్రజల ఇళ్లల్లో ప్రతిరోజు పండుగ జరిగేలా కృషి చేస్తుందని చెప్పారు

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన సంఘం సభ్యులు ఘన నివాళులర్పించారు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆత్మకూరు గ్రామంలో స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నారు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి అభిషేకం మరియు పూలమాలతో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చే దేశాభిమానం ఆత్మవిశ్వాసం సేవా భవనాలను పెంపొందించే ప్రత్యేకమైన రోజు జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 12న ఘనంగా జరుపుకుంటాం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యుజన దినోత్సవాన్ని స్వామి వివేకానంద 1863 జనవరి 12న జన్మించారు ఆయన ఆలోచనలు ఆదర్శాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి యువతలో సంకల్పం ధైర్యం సృజనాత్మకతను పెంపొందించడానికి సానుకూల ఆలోచనలకు ఇవ్వడానికి యువజన దినోత్సవం జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో. చిరంజీ చరణ్ సింగ్. గందే రాజు. అయ్యగారి బసవలింగం. ఎదుల బసవరాజ్. కపిల శివకుమార్. పవన్ సింగ్. కవెల్లి కిరణ్ సింగ్. అంతారం జగదీశ్వర్. కొండాపురం విశ్వనాథ్. నీరట్ నగేష్. రాపోలు రమేష్. దర్జీ సాయి ప్రసాద్. కల్లపల్లి సూరిబాబు. కపిల వీరేశం.గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ముప్పిరెడ్డిపల్లి సర్పంచి రాజనర్సింహ కాంగ్రెస్ లో చేరిక



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవ్న్ :** మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కందల రాజనర్సింహ సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు సింగి రాంరెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు, గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు ఉన్నారు

# సంక్రాంతి పండగ మహిళలు ముగ్గుల పోటీలుదేశ సంస్కృతిని కాపాడుకుందాం సి పి ఐ





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట సిపిఐ పట్టణ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించడం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పురం రమాదేవి కటకం సప్న చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ మాట్లాడుతు దేశంలో నేడు యువత మన భరత్ దేశ సంస్కృతిని మర్చిపోయి ప్రపంచీకరణ లో భాగంగా పాశ్చాత్తా సంస్కృతి కీ అలవాటు పడి తల్లిదండ్రుల మాటలు వినకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడి తెలిసి తెలియని వయసులో నేరాలు చేస్తూ వారి జీవనాలను నరకం చేసుకుంటూ ఉన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి సంస్కృతి మరియు యువతను కాపాడేందుకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తన వంతు కృషి చేస్తుంది అలాగే ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కళా ప్రదర్శనలు సెమినార్లను ఏర్పాటు చేసి యువతను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.షఫీ అహ్మద్, సత్యమ్మ అను సుజా గంగమ్మ,సాధకాలి యాకూబ్,పూలమ్మ,వినోద మంజుల,రజిని,లక్ష్మి,బిపాషా, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

# కాప్రా గాంధీనగర్ లో ఘనంగా స్వామి వివేకానంద గారి జయంతి

**- ముఖ్య అతిథిగా విఠల్ నాయక్.**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా గాంధీనగర్ లోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు స్వామి వివేకానంద జయంతి వేడుక నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పాల్గొన్నారు. మరియు లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి శివరామ కృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు–ఎస్ ఆర్ సి సంస్థ ఎం డి తన్నీరు శ్రీహరి, కాంగ్రెస్ యువ రాకేష్ యాదవ్ హాజరై ప్రసంగించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు –మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ – రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు స్వామి వివేకానందని, విదేశాలలో యోగ, హిందూమత ప్రాశత్యం పై ఉపన్యాసించారన్నారు. లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి శివరామ కృష్ణ మాట్లాడుతూ – సమాజం పై అత్యంత ప్రభావం చూపిన ప్రముఖ వ్యక్తి స్వామి వివేకానంద ని, తన రచనలు, సూక్తుల ద్వారా యువతకు స్ఫూర్తి దాయక దిశా నిర్దేశం చేశారన్నారు. వారి జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటామన్నారు. కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు మాట్లాడుతూ– షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత మహా సభలో హిందూ మతం, భారత దేశ గొప్పతనాన్ని చాటుతూ రెండుగంటలపైగా ప్రసంగించారన్నారు. కుల వర్ణనను వ్యతిరేకించారన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి (ఎస్ ఆర్ సి ఎం డి )మాట్లాడుతూ – యువత శ్రీ వివేకానంద స్ఫూర్తి ని పొంది సన్మార్గంలో నడవాలని, శరీరక మానసిక దృఢత్వంతో మెలుగుతూ సమాజ శ్రేయస్సుకి కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ యువ నాయకులు మాట్లాడుతూ రాకేష్ యాదవ్ మాట్లాడుతూ – పిరికితనం మనిషిని నిర్వీర్యుడిని చేస్తుంది. ఆత్మవిశ్వాసం మనిషిని విజయ పథం వైపు నడిపిస్తుందని వంటి గొప్ప స్ఫూర్తి దాయక సూక్తులు స్వామి వివేకానందగారందించారని కొనియాడారు. కాప్రా డివిజన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ మాట్లాడుతూ– ప్రముఖ తత్వవేత్త, రామకృష్ణ మిషన్ వ్యవస్థాపకులు స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని,పదిమంది యువకుల్ని నాకివ్వండి ఈ దేశ స్వరూపాన్ని మార్చేస్తా అనే స్ఫూర్తి దాయక సూక్తులు అనేకం వారు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు– మేడ్చల్ జిల్లా ఏ ఎం సి మాజీ డైరెక్టర్ శ్రీ కొబ్బనూరి నాగరాజు గారు, గాంధీనగర్ యువజన సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు జి బాలయ్య, హరి, రాజు,మనోజ్ కుమార్, ప్రణవ్ సాయి, మల్లేష్, సన్నీ, పల్లెదావఖానా సిబ్బంది యం. మంజుల( ఎం పి హెచ్ ఏ ఎఫ్), ఆశావర్కర్లు వి ప్రసన్న, పి వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

**- ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులు లక్షా కుటుంబాలు**

**- లబ్ధిదారులకు గ్రీటింగ్స్ అందచేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో గృహ లక్ష్మి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. ఉప్పల్ సర్కిల్ లోని కేసీఆర్ నగర్ లో సోమవారం పరమేశ్వర్ రెడ్డి డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ ను గృహ జ్యోతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందన్నారుకార్యక్రమంలో డిఈ సుబ్బారావు,ఏడిఈ రవీందర్ రెడ్డి, ఏఈ కిరణ్,ఆకారపు అరుణ్ పటేల్,రఫీక్, కొల్చల్మే స్వామి కాలనీ అధ్యక్షులు,గౌటి సామి ,సందీప్,భాస్కర్,శివ శంకర్ గౌడ్, నాగ మల్లయ్య,ఆర్ కాసింగౌడ్,ఉదయ్ యాదవ్,చల్లారావు,కే భాగ్యలక్ష్మి కొండ కింది సునీత ,మీసాల లక్ష్మి, నాగలక్ష్మి,నర్సింగ్మమత బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి దిక్సూచి స్వామి వివేకానందసన్యాసి మాత్రమే కాదు యుగపురుషుడు

**- సేవాభావం లేని విద్య సమాజానికి హానికరం**






**సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి, జిల్లా పట్టణంలో స్వామి వివేకానందుడు భారతదేశానికే కాదు, ప్రపంచానికి మార్గదర్శకుడని రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు గోపాల కృష్ణ పేర్కొన్నారు. ఆయనను కేవలం సన్యాసిగా కాకుండా భారత సంస్కృతి, ఆధ్యాత్మికత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడిగా అభివర్ణించారు. సంగారెడ్డిలో జిల్లా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి న్యూ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం స్థానిక ఐబీ అతిథి గృహంలో సభ జరిగింది. దేశం సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న సమయంలో యువత నిరాశలో కూరుకుపోయిన వేళ స్వామి వివేకానందుడు ఆధ్యాత్మిక, సామాజిక, జాతీయ పునరుజ్జీవనానికి దారి చూపారని కూన వేణు గోపాల కృష్ణ తెలిపారు. లేచిరండిమేల్కొనండి, మీరు దైవ స్వరూపులని నమ్మండిఅనే సందేశంతో యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని గుర్తుచేశారు. మనిషి బలహీనుడు కాదని, అతనిలో అపారమైన అంతర్గత శక్తి ఉందన్నది స్వామి వివేకానంద తత్వమని ఆయన అన్నారు. భయం, నిరాశే అన్ని సమస్యలకు మూలమని, ధైర్యం, విశ్వాసమే పరిష్కార మార్గమని వివరించారు. విద్యను కేవలం ఉపాధి సాధనంగా స్వామి వివేకానందుడు చూడలేదని, వ్యక్తిలోని సంపూర్ణతను వెలికి తీసేదే నిజమైన విద్య అని స్పష్టం చేశారు. నైతిక విలువలు, బాధ్యతా భావం, సేవా దృక్పథం లేని విద్య సమాజానికి హానికరమని ఆయన హెచ్చరించారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని స్వామి వివేకానందుడు విశ్వసించారని, నాకు నిబద్ధత గల వంద మంది యువతను ఇవ్వండి దేశాన్ని మార్చేస్తాను అన్న ఆయన మాటలు యువశక్తిపై ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తాయని కూన వేణు గోపాల కృష్ణ అన్నారు. మానవ సేవనే నిజమైన ఆధ్యాత్మికతగా స్వామి వివేకానందుడు నిర్వచించారని, పేదల సేవే దేవుని సేవ అనే భావనను ఆయన బలంగా ప్రతిపాదించారని పేర్కొన్నారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో స్వామి వివేకానంద ప్రసంగం భారత్‌కు అంతర్జాతీయ గౌరవాన్ని తీసుకువచ్చిందని, భారత సంస్కృతిలోని సార్వత్రిక మానవ విలువలను ప్రపంచానికి చాటిందని తెలిపారు. భౌతికవాదం, నిరుద్యోగం, నైతిక పతనం వంటి సమస్యలతో నేటి సమాజం ఎదుర్కొంటున్న సమయంలో స్వామి వివేకానంద ఆలోచనలు కాలాతీత మార్గదర్శకమని అన్నారు. ఆయన ఆదర్శాలను ఆచరించడమే నిజమైన నివాళి అని యువతను పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్నాయకుడు జగ్గారెడ్డి, టీజీఐఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పరిశీలనలో స్వామి వివేకానంద భవన్‌కు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత కోసం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, కళాశాల విద్యార్థులు అధ్యాపకులుతదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

# వివేకానంద ఆశయాలు నేటి యువత అనుసరించాలి జంపన ప్రతాప్



**వస్తవ తెలంగాణా కంటోన్మెంట్ డైలీ న్యూస్ 13/.** స్వామి వివేకానంద సూచన మేరకు పడి లేస్తున్న కెరటాలాను నేటి యువత ఆదర్శం తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివేకానందుడు 163 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్బంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ రామకృష్ణ మఠం స్థాపించిన వివేకానందుడు ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రపంచవ్యాప్తంగా హిందుత్వ మతము ప్రాచుర్యం కల్పించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం శశిరాజ్ యాదవ్. విశ్వనాధం. ప్రకాష్ యాదవ్. ముత్యాలు మల్లేష్ యాదవ్. మర్రి లక్ష్మణ్ రెడ్డి. ప్రభుకుమార్ గౌడ్. జగదీష్ యాదవ్. స్థాన్లీ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంటపురం ఆలయంలోశ్రీవారి రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పట్టణంలో వైకుంఠపురం ఆలయ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీవారి రథయాత్రలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి చౌరస్తా నుంచి వైకుంఠపురం ఆలయం వరకు కళాకారుల ఆటపాటలతో దారి పొడవున రంగుల హరివిల్లులు వేస్తు రథయాత్ర కొనసాగింది. పట్టణమంతా భక్తి వాతావరణం నెలకొంది. శ్రీవారి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి చింత సాయినాథ్ మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్ మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్, శ్రవణ్ రెడ్డి, జలందర్, గొల్ల ఆంజనేయులు కార్యకర్తలు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుల గోస సరి కాదు. కెనాల్ కాలువ లో నీళ్ళు వదలండి

**- సర్పంచ్ రమేష్ గౌడ్ అద్వర్యం లో డి ఈ కి వినతి పత్రం.**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామంలో కెనాల్ కాలువ ద్వారా వచ్చే నీటిపై ఆధారపడి పెద్దా మొత్తం లో డబ్బులు ఖర్చుపెట్టి పైప్ లైన్ లు, ట్రాన్స్ఫర్మర్లు, వేసి చాలా శ్రమ ,డబ్బులు ఖర్చుపెట్టుకున్నారు. కాలువ నీటిని నమ్ముకుని చాలామంది రైతులు వరి, మొక్కజొన్న, వివిధ పంటలు వేసి కాలువలో నీరు లేక వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు గ్రామ సర్పంచ్ బూడిద రమేష్ ఆధ్వర్యంలో డి ఈ సార్ ని కలిసి, కెనాల్ కాలువ లోకి నీళ్ళు వదలలని వినతి పత్రం సమర్పించి, రైతులు తమ గోడును వినిపించారు. డి ఈ తమకు తగు సాహాయం చేస్తానని, సానుకూలంగా స్పందించారు అని రాయవరం గ్రామం సర్పంచ్ రమేష్ గౌడ్ తెలిపారు . ఈ కార్యక్రమం లో రాయవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గం లో పూర్తయిన మొదటి రెండు ఇందిరమ్మ ఇళ్లుఎంగృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నియోజకవర్గం లో సదాశివపేట మండలం ఆత్మకూరు, కంబాలపల్లి లో మొదటి రెండు ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయి. సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డిగృహ ప్రవేశాలకు హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కన్న తల్లి వంటిదని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం చేసిందన్నారు. ఒక ఊరి వారికి మరో ఊరిలో డబుల్ బెడ్ రూం కేటాయించిందని, ఎలాంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షలు కేటాయించి ఉన్న ఊరిలోనే ఇంటి కలను సాకారం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారులకు డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానం అక్కర్లేదని ప్రతీ ఒక్కరికీ 5 లక్షల రూపాయలు వస్తాయన్నారు. ఇంకా దరఖాస్తు చేయని వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఈస్ట్ గాంధీ నాగర్ అసోసియేషన్ ఎన్నికల పోటీలో మహిళలు.

--- కాలనీ అభివృద్ధి కి పాటుపడుతాం...



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం ఈస్ట్ గాంధీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ (15 వ వార్డు)నాగారం డివిజన్ లో జరుగబోయే కాలనీ ఎన్నిక సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన మహిళల ప్యానెల్ మేము ఈ కాలనీలో 25,30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నాం మాకు కాలనీ అసోసియేషన్ లో సభ్యులు గా ఇప్పటివరకు ఒక్క మహిళకు కూడా అవకాశం కల్పించలేదు మహిళలకు స్థానం లేకుండా అవమానించడం తట్టుకోలేక వారందరూ కలిసి ఒకే ప్యానెల్ గా ఏర్పడి న మహిళలు కాలనీ వాసులను మరియు పి వి ఆర్ ని మద్దతు కోరడంద్వారా పి వి ఆర్ మరియు కాలనీవాసులు వారికి మద్దతు తెలిపి అభినందించారు.ఈస్ట్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ కమిటీకి ఈ క్రింద పేర్కొన్న మహిళా అభ్యర్థులు నామినేషన్ వేయడం జరిగింది అధ్యక్షులు పి రేఖ.ఉపాధ్యక్షులు జి జ్యోష్ణ, సి హెచ్ అనురాధ, ప్రధాన కార్యదర్శి గా ఎం పద్మా.,కోశాధికారిగా ఎం. త్రిపురా. సెక్రట రీగా పి జ్యోతి., సౌజన్య రెడ్డి, కార్యవర్గ సబ్యులు గా డి భవానీ, హారిక,సుజాత, విజయ లక్ష్మీ, రజనీ. లుగా ఈస్ట్ గాంధీ నాగర్ అసోసియేషన్ ఎన్నికలో పాల్గొనేందుకు నామినేషన్ దాఖలు చేశారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించిన మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రస్తుత బీజేపీ కామారెడ్డి జిల్లా ఇంచార్జి పట్లోల్ల విక్రమ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లంపేట్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,జగన్ గౌడ్,జిల్లా నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి,రామన్నగారి శ్రీనివాస్ గౌడ్,మోహన్ రావు,తెలంగాణ రాష్ట్ర బీ.జె.వై.ఎం కార్యదర్శి రాగం అర్జున్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి జకట ప్రేమ దాసు,కానుకంటి వంశీ విజయ్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు నర్సింగ్ రావు,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కోశాధికారి తాళ్ళపల్లి ఉపేందర్ గుప్త,మేడ్చల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి,సర్వేశ్వర రెడ్డి,పెంజర్ల మల్లేష్ యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యవర్గ సభ్యులు దోసడి రామచంద్ర రెడ్డి,సాకారబోయిన వెంకటేష్ ముదిరాజ్, మహిళా నాయకులు మల్లాది హేమలత రెడ్డి,పుష్ప మల్లారెడ్డి,తోట అనిత,శోభారాణి నాయకులు థత్రిక లక్ష్మణ్ వంజరి,కవి రాజు,జకట బాబు రాజు,ఈశ్వర్ కురుమ, పురుషోత్తం,చేర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, ఎన్.ఎస్.గౌడ్,ఎల్లంపేట్ మహేష్, పురుషోత్తం,శివ,శ్రీరాములు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి కి స్వర్ణభరణ అలంకరణ మహోత్సవం







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అయ్యప్ప సేవ సమితి అధ్వారంలో 14న జరగబోయే అయ్యప్ప స్వర్ణ అభరణాలు ఊరేగింపులో పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనె గోనె శంకర్ గురు స్వామి ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గురు స్వామి తెలిపారు ఈ సమావేశంలో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి స్వర్ణ అభరణాలు సంగమేశ్వర మందిరం నుండి ఊరేగింపు ప్రారంభం అవుతుందని శాస్త్రి రోడ్డు బస్టాండ్ గొల్ల కేరి ద్వారా దుర్గాభవాన్ని మందిరం వరకు చేరుకొని అమ్మవారికి ఇచ్చిన అనంతరం చిన్న బసవేశ్వ రం నుండి గాంధీచౌక్ మీదుగా అయ్యప్ప స్వామి మందిరమునకు చేరుకొని మందిరంలో పూజలు నిర్వహించడం జరుగుతుంది అనంతరం స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఈ సమావేశంలో ఓదెల రవీందర్ అమరావతి రాచ్చన్న అనిమిశెట్టి విష్ణు నరసింహ గౌడ్ జయరాం గౌడ్ చిల శివ తిప్పిడి సంతోష్ నరేష్ పంతులు అమెరికా ఎంఎటిఏ అధ్యక్షులు కిరణ్ దుద్దాంగి విలేకరులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్./** , మేడ్చల్ జిల్లా స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ ఎక్స్ రోడ్ లో మరియు ఉప్పల్ చాకలి బస్తీలో సోమవారం ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఉప్పల్ మరియు చిలుక నగర్ స్వామి వివేకానంద యువక్ సంఘ్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాలు నేటి తరానికి ఎంతో ప్రేరణనిస్తాయని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్వామి వివేకానంద ఉప్పల్ మరియు చిల్కానగర్ యువక్ సంఘ్ అధ్యక్ష కార్యదర్శులు మరియు వారి కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- రోడ్డు మరియు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ వర్షమైనందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రత్యేక నిధులు కూడా మంజూరు చేస్తారని రోడ్డు మరియు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం శంకర్ పల్లి మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయలతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మునిసిపాలిటీలలో ఈసారి కాంగ్రెస్ పార్టీ దే పై చేయి ఉంటుందని అన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పై అయిందని ప్రజలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. ఈసారి జెడ్పిటిసి ఎంపీటీసీలు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే గెలుపొందుతారని తెలిపారు మునిసిపాలిటీకి చెందిన జెసిబి ని కూడా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ ఇంజనీర్ నరేష్, మేనేజర్ అర్జున్ కుమార్, స్థానిక ఏఎంసి మాజీ చైర్మన్ ప్రకాష్ గుప్తా, గుడిమల్కాపూర్ ఏఎంసి మాజీ చైర్మన్ డి. వెంకట్ రెడ్డి శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ సాతా ప్రవీణ్ కుమార్, పొద్దుటూరు మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకటరెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, నాయకులు ఎస్. అనంతరెడ్డి, చేకూర్త గోపాల్ రెడ్డి, కాడి గారి రాజశేఖర్ రెడ్డి, మహమూద్, కావలి గోపాల్, ఏఎంసీ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా ప్రజల చెంతకే ప్రజావాణి, కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**మెదక్ జిల్లా సోమవారం పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మండలంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికై మండల స్థాయి అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల దూరాభారాలను తగ్గించి, ఎక్కడ సమస్యను అక్కడే పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ప్రజావాణికి హాజరై శంకరంపేట మండలంలో వివిధ సమస్యలపై ప్రజావాణిలో కలెక్టర్కు కలవడం జరిగింది పెద్ద శంకరంపేట మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్టు చెప్పారు.

# ఫిబ్రవరి 12న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి

**కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ లో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల మీద పెద్ద ఎత్తున దాడి ప్రారంభించిందన్నారు. ఇప్పటివరకు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలు రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని మండి పడ్డారు. కార్మిక వర్గం ఈ లేబర్ కోడ్ లను అఖిలభారత స్థాయిలోనే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ లేబర్ కోడ్ లను ప్రతిఘటించాలని, లేబర్ కోడ్స్ అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటికే కేరళ ప్రభుత్వం అధికారికంగా కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చెయమని చెప్పిందని గుర్తు చేశారు. అక్కడ ఒక లేబర్ కాన్ క్లేవ్ పేరుతో కూడా సమావేశం నిర్వహించి, అన్ని సంఘాల నుండి ఆహ్వానించి, ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకమైనవని ప్రకటన చేసిందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభలో కార్మికులకు వ్యతిరేకమైన ఈ నాలుగు లేబర్ కోడ్ల కు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన ఈ నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఫిబ్రవరి 12 నాడు అఖిల భారత సమ్మె నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు. ఈ సమ్మెకు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. ఫిబ్రవరి 12న జరిగే అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్రంలోని మొత్తం కార్మిక వర్గానికి సిఐటియు పిలుపునిస్తుందన్నారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం కూడా పెద్ద ఎత్తున ఫిబ్రవరి 12 నాడు నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలమణి, అజ్జమర్రి మల్లేశం, జిల్లా కోశాధికారి నర్సమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శులు గౌరి,సంతోష్, నాగేందర్ రెడ్డి, నాయకులు కొరెంకల మల్లేశం, అజయ్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్స్ యజమానుల సమ్మె



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//** నేటి వరకు ఒక్క ఫీట్ కు 115 రూపాయలు చొప్పున బోర్ వెల్స్ యజమానులకు ఏజెంట్లు చెల్లించేవారు. ఖర్చులు పెరగడంతో 115 రూపాయల నుండి 135 రూపాయలు చెల్లించాలని బోర్ వెల్స్ యజమానులు ఏజెంట్లను కోరగా వారు స్పందించకపోవడంతో సోమవారం సాయి జల బోర్ వెల్స్, సాయి గంగా బోర్ వెల్స్ ,హైదరాబాద్ కు సంబంధించిన బోర్ వెల్స్ యజమానులు మొత్తం 15 మంది సంగారెడ్డి రోడ్డు సమీపంలోని దివ్య శక్తి కంపెనీ సమీపంలో బోర్వెల్ వాహనాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బోర్వెల్స్ యజమానులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏజెంట్లుగా ఉన్నవారు మాకు ఒక ఫీట్ కు 115 రూపాయలు 300 ఫీట్ల వరకు ఇదే రేటు ఇచ్చేవారని తెలిపారు. ప్రస్తుతం లేబర్ జీతాలు, డ్రైవర్ జీతాలు పెరిగాయని అదేవిధంగ డ్రిల్ బిట్టు ధర 20వేల నుండి 50 వేలు పెరగడంతో అధిక భారం పడుతున్నందున ఏజెంట్లు ఫీట్ కు 135 రూపాయలు చెల్లించాలని తెలపడంతో వారు స్పందించకపోవడంతో నిరసన చేస్తున్నట్టు తెలిపారు. ఏజెంట్లు యజమానులు సమన్వయం కుదిరే వరకు నిరసన తెలియజేస్తామని బోర్వెల్ యజమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, వెంకట్ గౌడ్ ఇతర బోర్వెల్ యజమానులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికలకు మున్సిపల్ అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )

కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులు ,మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. వార్డులు, వార్డులలో పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, వార్డుల వారీగా ఓటర్ లిస్టులు, ఓటర్ డ్రాప్ ను , ఆరోలు ఏఆర్వోలు, మున్సిపల్ ఎన్నికల సిబ్బంది అంతా ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని



అధికారులను ఆదేశించారు. మున్సిపల్ వారీగా మున్సిపల్



కమిషనర్లను ఎన్నికల ఏర్పట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎన్నికల పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఫంక్షన్ హాల్ వారికు నీటి పైప్ లైన్ ఏర్పాటు

**- ఫంక్షన్ హాల్ నీటి సరఫరా కు భూమి పూజ చేసిన: సర్పంచ్ మన్నే కళ్యాణ్**

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఫంక్షన్ హాల్ లో శుభాకార్యాలకు ఏర్పడుతున్న నీటి సమస్య పరిష్కారం కోసం గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి సర్పంచ్ మన్నె కళ్యాణ్ ముదిరాజ్ సోమవారం రోజున పాలకవర్గం సభ్యులతో కలిసి నీటి పైప్ లైన్ కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మన్నే కళ్యాణ్ మాట్లాడుతూ ఫంక్షన్





హాల్ లో శుభాకార్యాలు జరుపుకునే గ్రామ ప్రజలు నీటి వసతి లేక ఫంక్షన్ హాల్ ను ఉపయోగించడం లో ఆసక్తి చూపడం లేదని నీటి సరఫరా చేయడం ద్వారా ఫంక్షన్ హాల్ వాడుకలోకి వచ్చి ప్రజలకు ఖర్చు భారం తగ్గుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యే ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం -- నోముల వసంత

**- చదువుతో పాటు పండగలు, సంస్కృతి సంప్రదాయాలు ముఖ్యం జంగిరెడ్డి**






కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/

మేడ్చల్ జిల్లా నాగారం, రాంపల్లి ప్రాంతాల్లోని సెరినిటీ పాఠశాలల వ్యవస్థాపకులు నోముల వసంత మాట్లాడుతూ, ప్రపంచాన్ని మార్చగలిగే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్యేనని, త్రికరణ శుద్ధితో విద్యను నేర్చుకొని సాధన చేసినప్పుడే జీవితంలో విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.నాగారం సెరినిటీ పాఠశాల ఆవరణలో శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా, అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రంగవల్లుల (ముగ్గుల) పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా విభిన్న పేర్లతో జరుపుకుంటారని, రంగవల్లులు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఆ విలువలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం సెరినిటీ పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కోలాహలంగా, ఆనందోత్సాహాలతో వేడుకలను విజయవంతం చేశారు.

# రేవంతన్న సర్కార్ గృహజ్యోతి పథకంతో లబ్ధిదారుల హర్షం : నెమలి అనిల్ కుమార్ కప్పెర సాయికుమార్.

**- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం -- లేఖల పంపిణీ కార్యక్రమం**





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చుతూ,గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది.ఈ పథకం అమలులో భాగంగా,ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మల్లాపూర్ డివిజన్ లో నెమలి అనిల్ కుమార్ 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించి జీరో బిల్ పొందిన ప్రజలకు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం అమలవడంతో,పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని ఈ సందర్భంగా మల్లాపూర్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఈ సుబ్బారావు , ఏ డి ఈ దశరథ , ఏ ఈ విజయ ,అధ్యక్షులు కప్పర సాయి కుమార్ ,కోయగూర బాలరాజ్ గౌడ్,ముజీబ్, వి.శ్రీనివాస్,పర్వతాలు,డి.సాయి,విద్యుత్ లైన్ మెన్లు పాల్గొన్నారు.

# కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల ఆధ్వర్యంలో వైభవంగా 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం

**- ముఖ్య అతిధిగా హాజరైన కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి మధార్.**





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/

సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎం డి మధార్ పేర్కొన్నారు. దేశంలోని అణగారిన వర్గాలను జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన ఎన్నో అవమానాలు ఎదుర్కొని కుల రక్కసి చీకట్లను చీల్చి భారతదేశ ప్రజలకు సమానత్వ ప్రజాస్వామ్యంను అందించిన యోధుడు భారత రాజ్యాంగం నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ వివరించారు. ప్రజలను చైతన్యం చేస్తూ అంబెద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయే దిశగా కొనసాగిస్తున్న జ్ఞానమాల కార్యక్రమం మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. ఆదివారం 205వారం జ్ఞానమాల సమర్పణకు ముఖ్య అతిథిగా మండల కమిటీ ఆహ్వానం మేరకు కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎం డి మధార్ విచ్చేశారు. సుమారు 580మంది విద్యార్థులతో వచ్చిన కళాశాల చైర్మన్ మధార్ అంబేద్కర్ సంఘం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్పందిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సమాజంలో నిమ్నజాతి వర్గాలకు రాజ్య అధికారాన్ని చేరువచేసే దిశగా వైపు అంబేద్కర్ రచన చేసినట్లు వివరించారు. ఆ మహనీయుడు కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున్న జ్ఞానమాలకు తరలివచ్చిన కళాశాల విద్యార్థులతో కీసర ప్రధాన చౌరస్తా ఓ పండుగ వాతావరణంను తలపించింది. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధికి మండల కమిటీ అంబేద్కర్ చిత్రపటంకు జ్ఞాపికగా అందజేశారు. ముందస్తుగా బాధ్యతతో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని మండల కమిటీ పోలీసుల సహకారంతో ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమం లో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శిలు తాళ్ళ కిరణ్, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర శ్రీ సీతారామచంద్ర ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకపు గంగారాం ముదిరాజ్, కీసర మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, మచ్చని రమేష్ యాదవ్, తుడుం శ్రీనివాస్, మాజీ అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, అంబేద్కర్ సంఘం బ్యాశాల అధ్యాపక బృందం నర్సింహ, భాస్కర్, సంతోష్ ,యమున, మహేశ్వరి, దమ్మాయిగూడ బీఆర్ ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోడ నరేష్, నాయకులు కనకయ్య, అంబెద్కర్ సంఘం గ్రామ నాయకులుఎర్రోలసాయిలుపెద్ద ఎత్తున్న విద్యార్థులు పాల్గోన్నారు.

# సంజన ప్లే స్కూల్లో సంక్రాంతి సంబరాలు





వాస్తవా తెలంగాణా డైలీ న్యూస్ 13/.సికింద్రాబాద్ కంటోన్మెంట్. మొండా మార్కెట్ డివిజన్ పరిధిలోని మారుతి వీధిలో ఉన్న పేరుగాంచిన సంజన సంజన ప్లే స్కూల్ లో సోమవారం ప్రధానోపాద్యాయురాలుజీ.శారద విజయకుమార్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఆటల, ముగ్గుల, గోరింటాకు, వంటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. తెలుగింటి సాంప్రదాయాలకు, ఆచారాలకు అద్దం పట్టే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు అందరిలో ఆనందాన్ని నూతన ఉత్సవాలు నింపాయని యాజమాన్యం తెలిపింది. రంగురంగుల ముగ్గులు, నోరూరించే పిండి వంటల గుబాలింపులు చిన్నారుల సాంప్రదాయ వస్త్రాలు సంక్రాంతి పండుగ గీతాలకు ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సంజన ప్లే స్కూల్ చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ గా ఏ.వీరస్వామి

**- సన్మానించినా కమిటీ, కుల సభ్యులు..**





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/

మేడ్చల్ జిల్లా గట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంగమ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ గా ఏ. వీరస్వామిని నియమించారు. మాదిగల సంక్షేమనికి,సాధికారతకు పాటుపడుతానని మరియు జిల్లాలోనీ మన కుల సంఘాల కు సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ మన అభ్యున్నతికి కృషి చేస్తానని వీరస్వామి కమిటీ మరియు కుల సభ్యుల కు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా నాగారం కమిటీ సభ్యులు మరియు కుల పెద్దలు వీరస్వామి నీ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో . కిష్టన్న లింగం . ఎర్ర ఉషయ్య . పంగ ముత్యాలు,పంగా హరిబాబు . నిమ్మల శ్రీనివాస్ . ఎల్దూరి మల్లేష్ . ఎల్దూరి బాబు. ఏర్పుల శంకర్ . ఏర్పుల అశోక్ . ఎర్ర ఆంజనేయులు . వెల్దుర్తి ఆంజనేయులు . అయ్యగాళ్ల బాల్ నరసింహ . పంగ బాబురావు. పంగ శ్రీహరి ఎర్ర సాగర్ గార్లు పాలొగొన్నారు.

## చైన మాంజా వద్దు అది మన ప్రాణానికే ముప్పు

- స్వచ్ఛమైన దారాన్ని వాడి సంక్రాంతిని ఆనందంగా గడుపుదాం
- గజ్వేల్ లో శివ స్వాములు అవగాహన కార్యక్రమం..



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం సంక్రాంతి పండుగా అనగానే పిండి వంటలతో పాటు గాలి పటాలు గుర్తుకొస్తుంటాయి. చిన్న పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా గాలి పటాలు ఆనందంతో ఎగిరేస్తుంటామని, ఈ గాలి పటాలు ఉపయోగించే దారం చైనా మంజా వాడొద్దు అంటూ వీటి వల్ల చాలా ప్రమాదం ఉందని సోమవారం గజ్వేల్ లో శివ స్వాములు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములు తాండా మదన్ గౌడ్, పవన్ కుమార్ గణేష్, ఎల్లం స్వాములు మాట్లాడుతూ చిన్న పిల్లలను ద్వీచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలన్నారు. మంజా దారం మెడకు చుట్టుకునే ప్రమాదం ఉంది. కనుక మనము వాహనం పై వెళ్ళేటప్పుడు మెడకు మప్లర్ లేదా రుమాలు లాంటిది కట్టుకోవడం వల్ల మనకు చైనా లాంటి మంజా వల్ల రక్షణ ఉంటుందన్నారు. రాబోయే 10 రోజుల పాటు తగు జాగ్రత్తలు తీసుకొని ముందుకు నడవాలన్నారు. చైనా మాంజా కాకుండా మామూలు దారం వాడి పండుగను ఆనందంగా గడపాలన్నారు.

## మల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలితమే ఈ చేరికలు



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు పథకాలను ఆకర్షితులై మల్లాపూర్, జెఎన్ఎన్యుఆర్ఎం ఫేజ్ 2 కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్వి కిట్టు ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వాసు, రాజు, షబ్బీర్, సానియా, స్వీటీ, శ్వేత,



లలిత, సఖి, లక్ష్మి, జయమ్మ, ప్రమీల, గీతాదేవి, శాంతి దేవి, ఫెరోస్ ఖాన్, హరీష్, అన్వర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## దుండిగల్ మునిసిపల్ మాజీ చైర్మన్ శంభీపూర్ కృష్ణ కి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేసిన మచ్చూరి శ్రీకర్





**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** దీ=నా పార్టీ సీనియర్ నాయకులు మహేష్ దారా గారి సమక్షంలో....యువనాయకుడు, దుండిగల్ మునిసిపల్ మాజీ చైర్మన్‌శంభీపూర్ కృష్ణను కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఆ తిరుమల శ్రీవారి ఆశీస్సులు శంభీపూర్ కృష్ణ అన్నగారికి సదా ఉండాలని, ఆరోగ్యంతో, శక్తితో, విజయాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని మచ్చూరి శ్రీకర్ కోరారు.

# ప్రజావాణి ద్వారా ఫిర్యాదులకు తక్షణ చర్యలు

- ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ .శ్రీనివాస రావు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ .శ్రీనివాస రావు, నేరుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ .ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ .మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ . పేర్కొన్నారు.

# నాగారం లో ఎంపీ ఈటెల రాజేందర్ చేత స్వామి వివేక నందా విగ్రహ ఆవిష్కరణ జయంతి సందర్భంగా నివాళులు అర్పించినా

- పాల్గొన్నా బీజేపీ నాయకులు





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా గట్కేసర్ సర్కిల్ నాగారం జిహెచ్ఎంసి డివిజన్ 5 పరిధిలోని ఆర్ ఎల్ నాగర్ లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేత వివేకానంద విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీ ఈటెల రాజేందర్ తో పాటు , మేడ్చల్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ , బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. స్వామి వివేకానంద బోధనలు యువతకు చిరస్మరణీయ మార్గదర్శకమని పేర్కొన్నారు. “ఉత్సాహం, ఆత్మవిశ్వాసం, దేశభక్తి కలిసినప్పుడే యువత దేశ భవిష్యత్తును నిర్మించగలుగుతుంది. స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడిస్తే వ్యక్తిగత జీవితంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది” అని ఆయన అన్నారు. స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడని, 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో భారత గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో పెంచిన గొప్ప యోగి, తత్వవేత్త అని గుర్తు చేశారు. “లేచి నిలబడండి, మీ లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి” అనే ఆయన సందేశం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, విక్రం రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి , మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నక్కా కిశోర్ గౌడ్, మామిండ్ల శ్రీకాంత్ యాదవ్ మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# యాసంగి పంటకు సింగూరు జలాలు విడుదల చేయాలంటూ కలెక్టరేట్ ఎదుట బి ఆర్ ఎస్ ధర్నా

- రైతులకు ఎకురకు 25 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలి బిఆర్ఎస్ పార్టీ డిమాండ





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
తెలంగాణ మెదక్ జిల్లా సింగూరు జలాలు ఇవ్వలేని పక్షంలో క్రాప్ హాలిడే ప్రకటించి, ప్రతి పంటకు ఎకరానికి25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టర్ ముందు బి అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు.

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. సింగూరు నీళ్ల విషయంలో ప్రభుత్వం యొక్క అనాలోచితమైన నిర్ణయం వల్ల రైతులకు పంటకు నీరు లేక రైతులు ఇబ్బంది పడవలసి వస్తుందని సింగూరు మరమ్మతులకు రెండు సంవత్సరాలు పడుతుంది అంటే రైతుల పరిస్థితి ఏంటిదని అన్నారు అందుకే రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా తాగునీటి సమస్యకు పరిష్కారం ముందస్తు చర్యలుచేపట్టాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ల నుండి రైతులకు సింగురు నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం నీరందించిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నష్టపరిచే విధంగా వ్యవహరిస్తుం దన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు లేనియెడల

సింగూర్ నీళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాలని

మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సింగూర్ నీళ్ల విషయంలో ఏకగ్రీవ తీర్మానం చేసి కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ నగేష్ కు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుపతి రెడ్డి మెదక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల




ఆంజనేయులు. లావణ్య రెడ్డి నర్సాపూర్ మెదక్ మండలాల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రౌండ్లో కింగ్ స్నేక్ డ్యాన్స్..గ్లెన్ ఫిలిప్స్ అవుటయ్యాక విరాట్ వినూత్న సెలబ్రేషన్

వడోదరలో జరిగిన భారత్-న్యూజిలాండ్ తొలి వన్డేలో టీమ్ ఇండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ విజయం కంటే కూడా విరాట్ కోహ్లీ చేసిన ఒక ఫన్నీ సెలబ్రేషన్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. మైదానంలో ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా ఉండే కోహ్లీ, కివీస్ బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ అవుటైన సమయంలో స్నేక్ చార్మర్ అవతారం ఎత్తి చేసిన డాన్స్ అభిమానులను కడుపుబ్బ నవ్విస్తోంది.న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 34వ ఓవర్‌లో కుల్దీప్ యాదవ్ వేసిన బంతిని గ్లెన్ ఫిలిప్స్ షాట్ ఆడబోయి పాయింట్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు క్యాచ్ ఇచ్చాడు. అయ్యర్ అద్భుతమైన డైవ్‌తో ఆ క్యాచ్‌ను పట్టుకున్నాడు. వెంటనే కోహ్లీ అయ్యర్ దగ్గరకు వెళ్లి, ఒక స్నేక్ చార్మర్ నాగస్వరం ఊదుతున్నట్లుగా సైగలు చేస్తూ.. అయ్యర్‌ను పాములా డాన్స్ చేయమని సరదాగా ఆటపట్టించాడు. గతంలో కూడా కోహ్లీ ఇలాంటి ఫన్నీ స్టెప్పులతో అలరించినప్పటికీ, ఈ స్నేక్ చార్మర్ యాక్ట్ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉందంటున్నారు నెటిజన్లు.ఈ మ్యాచ్‌లో కోహ్లీ బ్యాటింగ్‌కు దిగకముందే ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీమిండియా తరపున అత్యధిక వన్డేలు ఆడిన ఆటగాళ్ల జాబితాలో మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీని కోహ్లీ అధిగమించాడు. గంగూలీ భారత్ తరపున 308 వన్డేలు ఆడగా, ఈ మ్యాచ్ కోహ్లీకి 309వ వన్డే. తద్వారా భారత్ తరపున అత్యధిక వన్డేలు ఆడిన ఐదో ప్లేయర్‌గా కోహ్లీ నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (463) అగ్రస్థానంలో ఉన్నారు.బ్యాట్‌తోనూ కోహ్లీ పరుగుల వరద పారించాడు. ఈ మ్యాచ్‌లో 93 పరుగులు చేసిన విరాట్, అంతర్జాతీయ క్రికెట్‌లో 28,000 పరుగుల మైలురాయిని అత్యంత వేగంగా చేరుకున్న బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలో మూడో ప్లేయర్‌గా (సచిన్, సంగక్కర తర్వాత), రెండో భారతీయుడిగా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. 624 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించిన కోహ్లీ, సచిన్ టెండూల్కర్ (644 ఇన్నింగ్స్‌లు) రికార్డును కూడా బద్దలు కొట్టడం విశేషం.



# బంగ్లాదేశ్‌పై ఇండియా సర్జికల్ స్ట్రైక్ క్రికెటర్ల ఆదాయానికి గండికొడుతున్న స్పాన్సర్లు

భారత్, బంగ్లాదేశ్ దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు క్రీడా మైదానంలోనూ సెగలు పుట్టిస్తున్నాయి. క్రికెట్ పరంగా బంగ్లాదేశ్ ఇప్పుడు ఒక గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. టీమిండియా దిగ్గజ బ్రాండ్లు బంగ్లాదేశ్ ఆటగాళ్లకు ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకోవడమే కాకుండా, ఆ దేశంతో వ్యాపార సంబంధాలను కూడా తెంచుకుంటున్నాయి. దీనివల్ల బంగ్లాదేశ్ క్రికెటర్ల వ్యక్తిగత ఆదాయంతో పాటు ఆ దేశ స్పోర్ట్స్ ఇండస్ట్రీ కూడా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడిపోయింది.ప్రముఖ భారతీయ క్రీడా సామాగ్రి తయారీ సంస్థ ూఇప్పటికే బంగ్లాదేశ్ టాప్ ఆటగాళ్లతో తన ఒప్పందాలను నిలిపివేసింది. బంగ్లాదేశ్ ప్రస్తుత కెప్టెన్ లిట్టన్ దాస్, మోమినుల్ హక్ వంటి స్టార్ ప్లేయర్లకు ఈ సంస్థ బ్యాట్ స్పాన్సర్‌గా ఉండేది. అయితే, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కాంట్రాక్ట్ రెన్యూవల్స్?ను ూ+ పక్కన పెట్టేసింది. మరోవైపు, ప్రముఖ బ్రాండ్ సరీన్ స్పోర్ట్స్(ూూ) కూడా నలుగురైదుగురు బంగ్లాదేశ్ క్రికెటర్ల స్పాన్సర్‌షిప్ కాంట్రాక్టులను రద్దు చేసినట్లు సమాచారం.కేవలం స్పాన్సర్‌షిప్ మాత్రమే కాకుండా, వ్యాపారపరంగా కూడా బంగ్లాదేశ్‌కు పెద్ద దెబ్బ తగిలింది. ఇప్పటివరకు ూూ వంటి భారతీయ సంస్థలు తమ స్పోర్ట్స్ అపారెల్, ఇతర సామాగ్రిని బంగ్లాదేశ్‌లోని ఫ్యాక్టరీలలో తయారు చేయించేవి. అయితే, ప్రస్తుత అస్థిర పరిస్థితుల వల్ల భారతీయ సంస్థలు బంగ్లాదేశ్ నుండి తమ సప్లై లైన్లను పూర్తిగా నిలిపివేశాయి. గత ఆరు నెలలుగా ూ+ కూడా తన ఉత్పత్తుల పంపిణీని ఆ దేశంలో ఆపేసింది. దీనివల్ల బంగ్లాదేశ్‌లోని స్థానిక ఫ్యాక్టరీలకు అందే ఆదాయం నిలిచిపోయింది.ఈ గొడవ అంతా ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను భారీ ధరకు కొనుగోలు చేసినప్పటికీ, బీసీసీఐ ఆదేశాల మేరకు అతడిని జట్టు నుండి తప్పించింది. దీనికి ప్రతిచర్యగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిషేధించింది. అంతేకాకుండా, 2026 టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది. ఈ పరిణామాలన్నీ భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ బంధాన్ని మరింత క్షీణింపజేశాయి.




# రోకోకు సన్మానం కోహ్లీ మరో రెండు ఘనతలు

ఛేదనలో రోహిత్ శర్మ (26) మెరుపులు మెరిపించినా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా ఉండి రీఎంట్రీ ఇచ్చిన కెప్టెన్ గిల్ కూడా ప్రారంభంలో ఆచితూచి ఆడినా ఛేదనలో మొనగాడు కోహ్లీ మాత్రం తన భీకర ఫామ్‌ను కొనసాగిస్తూ అభిమానులను అలరించాడు. ఎదుర్కున్న మూడో బంతినే మిడాన్ దిశగా బౌండరీతో పరుగుల వేటను ఆరంభించిన అతడు.. క్రీజులో ఉన్నంతసేపూ అదే జోష్‌ను కొనసాగించాడు. క్రిస్టియన్ క్లార్క్ ఓవర్లో రెండు, ఆదిత్య ఓవర్లో రెండు బౌండరీలు బాదిన కోహ్లీ.. 44 బంతుల్లోనే తన కెరీర్‌లో 77వ ఫిఫ్టీని నమోదుచేశాడు.ఆరంభంలో నెమ్మదిగా ఆడిన గిల్.. ఆతర్వాత వేగం పుంజుకున్నాడు. 66 బంతుల్లో అతడి హాఫ్ సెంచరీ పూర్తైంది. అయితే ఆ తర్వాత అతడు భారత సంతతి స్పిన్నర్ ఆదిత్య బౌలింగ్‌లో ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరడంతో 118 పరుగుల రెండో వికెట్‌కు తెరపడింది. గిల్ స్థానంలో వచ్చిన అయ్యర్ కూడా జోరు కొనసాగించడంతో భారత్ లక్ష్యం వైపు వేగంగా సాగింది. అయితే కోహ్లీ శతకానికి 7 పరుగుల దూరంలో ఉండగా జెమీసన్ వరుస ఓవర్లలో భారత్‌కు షాకులిచ్చాడు. కోహ్లీతో పాటు జడేజా, అయ్యర్‌ను ఔట్ చేయడంతో అభిమానుల్లో కలవరం మొదలైంది. కానీ హర్షిత్, వాషింగ్టన్ (7ి) అండగా కేఎల్ రాహుల్ (29ి) లాంఛనాన్ని పూర్తిచేశాడు.ఆరంభం అదిరినా..అంతకుముందు టాస్ ఓడి మొదలు బ్యాటింగ్ చేసిన కివీస్‌కు మెరుగైన ఆరంభమే దక్కింది. ఆ జట్టు ఓపెనర్లు కాన్వే, నికోల్స్ తొలి వికెట్‌కు శతాధిక భాగస్వామ్యం (117) నెలకొల్పి శుభారంభం అందించినా మిడిలార్డర్ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. నిలకడగా ఆడిన ఈ ఇద్దరూ వాషింగ్టన్ వేసిన 20వ ఓవర్లో బౌండరీలతో అర్ధ శతకాలు సాధించారు. కానీ రాణా వరుస ఓవర్లలో నికోల్స్, కాన్వేను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు.సిరాజ్ కూడా యంగ్ (12)ను వెనక్కిపంపగా ప్రమాదకర ఫిలిప్స్ (12)ను కుల్దీప్ స్పిన్ మాయకు బలయ్యాడు. ఒకపక్క క్రమం తప్పకుండా వికెట్లు పడుతునా నిలకడగా ఆడిన మిచెల్.. 51 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. చివరి ఓవర్లలో అతడు ధాటిగా ఆడటంతో కివీస్.. భారత్ ఎదుట పోరాడగలిగే స్కోరును నిలపగలిగింది.రోకోకు సన్మానంమ్యాచ్ ప్రారంభానికి ముందు దిగ్గజ క్రికెటర్లు రోహిత్, కోహ్లీ ద్వయాన్ని బరోడా క్రికెట్ అసోసియేషన్, బీసీసీఐ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తదితరులు హాజరయ్యారు.కోహ్లీ మరో రెండు ఘనతలుఅంతర్జాతీయ క్రికెట్‌లో రన్‌మిషీన్ కోహ్లీ మరో రెండు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. వడోదర వన్డేలో 26 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 28 వేల పరుగుల మార్కును అందుకున్న క్రికెటర్‌గా అతడు రికార్డులకెక్కాడు. 624 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. సచిన్ (644 ఇన్నింగ్స్), సంగక్కర (666) రికార్డులను కోహ్లీ అధిగమించాడు. అంతేగాక ఈ మ్యాచ్‌లో కోహ్లీ.. అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సచిన్ (34,357) తర్వాత రెండో స్థానానికి (28,068) ఎగబాకి సంగక్కర (28,016)ను మూడో స్థానానికి నెట్టాడు.




# దేశం ఈఎంఐ ట్రాప్‌లో చిక్కుతుందా ఉద్యోగం చేసేది జీతం కోసం కాదా




జీతం ఇలా వచ్చి.. అలా ఖర్చు అయిపోతుంది. సాలరీ క్రెడిట్ మెసేజ్ రాగానే, ఈఎంఐ కటింగ్ మెసేజ్ కూడా దాని వెంటనే వచ్చేస్తోంది. ఒకటో తేదీన జీతం వస్తే 5వ తేదీ నాటికి అంతా ఖాళీ. అమ్మో ఒకటో తారీఖు అనేలా తయారైంది చాలా మంది పరిస్థితి. క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఫోన్లలో లోన్ యాప్ రిమైండర్‌లు ఇలా ఒకటే టెన్షన్. ఇది నిర్లక్ష్యంగా ఖర్చు చేసే కథ కాదు. అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి సహాయపడే సులభమైన రుణం ఎంత సులభంగా లభిస్తుందో, అది నిశ్శబ్దంగా ఇంటి ఆర్థిక వ్యవస్థపై నిరంతర ఒత్తిడిగా మారిందని ఇది చెబుతుంది.అప్పు తీసుకోవడం అనేది అప్పుడప్పుడు మద్దతుగా ఉండటం నుండి నెలవారీ అవసరంగా మారడంతో నిశ్శబ్ద రుణ సంక్షోభం క్రమంగా పెరుగుతోంది. భారతదేశం అంతటా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న 10,000 మంది రుణగ్రహీతలపై జూన్, డిసెంబర్ 2025 మధ్య రుణ పరిష్కార సంస్థ నిపుణుల ప్యానెల్ నిర్వహించిన దేశవ్యాప్త సర్వే ఈ సంక్షోభం స్థాయిని స్పష్టంగా తెలియజేస్తుంది. భారతీయ కుటుంబాలలో ఎక్కువ భాగం రోజువారీ జీవితంలో రుణ ఒత్తిడి ఒక నిర్వచించే లక్షణంగా మారిందని ఈ పరిశోధనలు చూపిస్తున్నాయి.ఈ సర్వే ప్రకారం 85 శాతం మంది రుణగ్రహీతలు తమ నెలవారీ ఆదాయంలో 40 శాతం కంటే ఎక్కువ జువీ× ల కోసం ఖర్చు చేస్తున్నారు . చాలా ఇళ్లలో, ఆహారం, అద్దె, రవాణా, పాఠశాల ఫీజులు లేదా వైద్య ఖర్చులు లెక్కించబడటానికి ముందే దాదాపు సగం జీతం చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా తక్కువ, మధ్యతరగతి ఆదాయం ఉన్నవారిలో ఈ ఒత్తిడి తీవ్రంగా ఉంటుంది. నెలవారీ ఆదాయం రూ.35,000 నుండి రూ.65,000 మధ్య ఉన్న రుణగ్రహీతలు రూ.28,000 నుండి రూ.52,000 వరకు జువీ× బాధ్యతలు ఎదుర్కొంటున్నారని నివేదించారు. అందుకే అనవసరమైన వాటిని ఈఎంఐలో వస్తుంది కదా అని కొనుగోలు చేకుండా ఉండటం ఉత్తమం

# ఈ బడ్జెట్‌లో అవి నెరవేరుతాయా గంపెడు ఆశలు పెట్టుకున్న సీనియర్ సిటిజన్లు



: 2025 కేంద్ర బడ్జెట్ సమయంలో ఆదాయపు పన్ను నుండి ఃణూ కు గణనీయమైన మినహాయింపులు అందించింది. ఇప్పుడు బడ్జెట్ 2026 సాధారణ పౌరుల నుండి సీనియర్ సిటిజన్ల వరకు అందరికీ గణనీయమైన ఉపశమనం కలిగించే కొన్ని మినహాయింపులను కూడా అందిస్తుందని భావిస్తున్నారు. అద్దె, స్థిర డిపాజిట్లు నుండి వచ్చే ఆదాయంపై ఃణూ పరిధిని మరింత విస్తరింపజేయాలని భావిస్తున్నారు. ఇంకా పాత పన్ను విధానంలో మార్పుల కోసం చర్చలు జరుగుతున్నాయి.సీనియర్ సిటిజన్లకు వడ్డీ ఆదాయంపై ఃణూ తగ్గింపు పరిమితిని పెంచడమే ఈ అధిక ఃణూ పరిమితి లక్ష్యం. 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి బ్యాంకులు వార్షిక ఆదాయం రూ.1 లక్ష దాటితేనే స్థిర డిపాజిట్ వడ్డీపై ఃణూను తగ్గిస్తాయి. ఇది మునుపటి రూ.50,000 పరిమితి. వడ్డీ ఆదాయంపై ఎక్కువగా ఆధారపడే పదవీ విరమణ చేసిన వ్యక్తులకు ఈ పరిమితిని మరింత పెంచాలనే డిమాండ్లు ఉన్నాయి.అద్దె ఆదాయానికి మరింత ఉపశమనం అంచనా:అద్దె ఆదాయానికి కూడా ఉపశమనం కల్పించింది. కానీ ఇప్పుడు మరింత పెంచాలని డిమాండ్లు వస్తున్నాయి. అద్దె ఆదాయం కోసం వార్షిక ఃణూ పరిమితిని రూ.2.40 లక్షల నుండి రూ.6 లక్షలకు పెంచారు. ఇది అద్దె ఆదాయం పొందుతున్న వారికి గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది. అయితే, ఇప్పుడు మరింత పెంచాలని డిమాండ్లు వస్తున్నాయి.పాత పన్ను విధానం మారవచ్చు:కేంద్ర బడ్జెట్ 2026 సమీపిస్తున్నందున సీనియర్ సిటిజన్లు మరోసారి మరిన్ని పన్ను మినహాయింపులు, కీలక పొదుపు పథకాలపై వడ్డీ రేట్లలో సవరణ కోసం ఆశిస్తున్నారు. పాత పన్ను విధానం ప్రకారం సీనియర్ సిటిజన్లకు గరిష్ట మినహాయింపు పరిమితి ప్రస్తుతం సంవత్సరానికి రూ.3 లక్షలు, అయితే 80 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న చాలా సీనియర్ సిటిజన్లు రూ.5 లక్షల అధిక పరిమితి నుండి ప్రయోజనం పొందుతారు. కొత్త పన్ను విధానంలో ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ.4 లక్షలకు పెంచారు. అయితే రాబోయే బడ్జెట్‌లో పాత పన్ను వ్యవస్థలో మార్పులు చేయవచ్చని భావిస్తున్నారు.సీనియర్ సిటిజన్లు కూడా ఈ మినహాయింపు పొందవచ్చు:2024 కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 75 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు పన్ను సమ్మతిని సరళీకృతం చేశారు. సవరించిన నిబంధనల ప్రకారం, పెన్షన్, వడ్డీ నుండి మాత్రమే ఆదాయం పొందే వ్యక్తులు కొన్ని షరతులను నెరవేర్చినట్లయితే ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయకుండా మినహాయింపు పొందుతారు. విస్తృత శ్రేణి పదవీ విరమణ చేసిన వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ఈ వయోపరిమితిని 70 సంవత్సరాలకు తగ్గించాలని ఆర్థిక ప్రణాళికదారులు గతంలో కేంద్ర బడ్జెట్ 2025లో సిఫార్సు చేశారు. బడ్జెట్ 2026 సమీపిస్తున్న కొద్దీ, ఈ ప్రతిపాదనకు మద్దతు పెరుగుతోంది.సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్‌లు , పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాలపై వచ్చే వడ్డీపై ప్రభుత్వం పన్ను మినహాయింపును పెంచవచ్చనే ఊహాగానాలు కూడా పెరుగుతున్నాయి. తమ రోజువారీ ఖర్చుల కోసం ఈ పథకాలపై ఎక్కువగా ఆధారపడే పదవీ విరమణ పొందిన వారికి ఈ అదనపు పన్ను ఉపశమనం నుండి గణనీయమైన ఆర్థిక సహాయం లభిస్తుంది. ఇది వారి పదవీ విరమణ తర్వాత సంవత్సరాల్లో వారి ఆదాయ భద్రతను బలోపేతం చేస్తుంది.

# కొనసాగుతున్న నష్టాలు




సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడి బెదిరింపులు, అంతర్జాతీయ ంగా ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింత పతనం కావడం కూడా స్టాక్‌మార్కెట్ల నష్టానికి ఒక కారణంగా మారింది. మరోవైపు ఐటీ, మెటల్ రంగ స్టాక్స్‌లో అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (83, 576)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 150 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారింది. ఒక దశలో 500 పాయింట్లకు పైగా కోల్పోయింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 437 పాయింట్ల నష్టంతో 83, 138 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 126 పాయింట్ల నష్టంతో 25, 556 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో మణప్పురం ఫైనాన్స్, ఇండియన్ రెన్యూబుల్, బీఎస్ఈ లిమిటెడ్, హిందుస్థాన్ జింక్, కోల్ ఇండియా మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ంష్ఘుతీవ ఝుతీనెవ్ అవషం). హిటాచీ ఎనర్జీ, భెల్, దివీస్ ల్యాబ్స్, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్, లారస్ ల్యాబ్స్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 352 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 183 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.24గా ఉంది.

# సొంత మనుషులే ఇలా చేస్తున్నారు



సినీపరిశ్రమను ఎక్కువగా వేధిస్తున్న సమస్య ఫేక్ రివ్యూస్. కథ, డైరెక్షన్, యాక్టింగ్ ఇలా ప్రతి అంశం సరిగ్గా ఉన్నప్పటికీ కొందరు ఫేక్ రివ్యూస్ ఇవ్వడంతో సినిమా విజయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. సోషల్ మీడియాలో ఫేక్ రివ్యూస్ షేర్ చేస్తూ.. సినిమా విడుదలైన క్షణాల్లోనే రిజల్ట్ క్లియర్ చేస్తున్నారు. అలాగే బుక్ మై షో వంటి వెబ్ సైట్స్ లోనూ సినిమాలకు నెగిటివ్ రేటింగ్స్ ఇస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై మన శంకరవరప్రసాద్ గారు సినిమా నిర్మాతలు కోర్టును ఆశ్రయించగా.. కోర్టు ఆదేశాల ప్రకారం బుక్ పై షోలో నెగిటివ్ రేటింగ్స్, రివ్యూస్ ఆప్షన్ తాత్కలికంగా నిలిపివేశారు. దీనిపై స్టా?ర్ హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ విషయం తనకు సంతోషాన్ని కలిగించినప్పటికీ.. కొంత బాధను కూడా ఇస్తుందని తెలిపారు. ఇదే విషయాన్ని సుధీర్ఘంగా రాసుకొచ్చారు."బుక్ మై షోలో ఇలా చూడడం ఒక రకంగా సంతోషంగా.. మరో రకంగా బాధగానూ ఉంది. ఈ చర్యతో చాలా మంది కష్టం, కలలు, డబ్బును కాపాడుకునేందుకు దారి కనబడింది. ఇక బాధపడాల్సిన విషయం ఏంటంటే.. మన సొంతవాళ్లే ఇలాంటి సమస్యలు సృష్టిస్తున్నారు. బతకండి.. బతకనీయండి, అనే నినాదం ఏమైందీ.. ? అందరూ కలిసి ఎదగాలనే భావన ఎక్కడికి వెళ్లింది ? డియర్ కామ్రేడ్ మూవీ సమయంలో వ్యవస్థీకృతమైన రాజకీయాలతో ఇలాంటి దాడులు చూసి షాకయ్యాను. నేను మాట్లాడిన ప్రతిసారి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు అయ్యింది. ఒక మంచి సినిమాను ఎవరూ ఆపలేరని నాతో అన్నారు. నాతో పనిచేసిన దర్శకులు, నిర్మాతలకు ఈ సమస్య గురించి అర్థమయ్యింది.ఎందుకు ఇలా చేస్తున్నారని ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా.. నా కలలను కాపాడుకునేందుకు వీళ్లతో ఎలా పోరాటం చేయాలా ? అనుకున్నా. ఇన్నాళ్లకు ఈ విషయం బయటకు వచ్చినందుకు సంతోషిస్తున్నాను. చిరంజీవి లాంటి అగ్ర హీరో సినిమాకు కూడా ఇలాంటి ముప్పు ఉందని కోర్టు గుర్తించినందుకు సంతోషంగా ఉంది. దీనితోనే ఈ సమస్య పూర్తి కాదు.. కానీ కొంతవరకు మేలు జరుగుతుంది. మన శంకరవరప్రసాద్ సినిమాతోపాటు సంక్రాంతికి వస్తున్న అన్ని సినిమాలు విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.



## నా జీవితాన్ని మార్చేసిన రోజు నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను

అల్లు అర్జున్.. ఈ పేరుకు ఇప్పుడున్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. గంగోత్రి సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. మొదటి సినిమాతోనే సక్సెస్ అందుకున్నాడు. కానీ ఆ సమయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. యాక్టింగ్ , లుక్స్ ను ఎగతాళి చేశారు. కట్ చేస్తే.. ఆర్య సినిమాతో విమర్శకులకు చెక్ పెట్టాడు. ఈ మూవీతో ఊహించని క్రేజ్ సొంతం చేసుకున్నాడు. ఈ మూవీ తర్వాత బన్నీ వెనుదిరిగి చూడలేదు. ఆ తర్వాత వరుస సినిమాలతో అలరిస్తున్న బన్నీ కెరీర్ మార్చిన మరో సినిమా పుష్ప 1. ఈ మూవీతో పాన్ ఇండియా స్టార్ హీరోగా ఇమేజ్ సంపాదించుకున్నాడు. అల్లు అర్జున్ కెరీర్ లో పుష్ప 1, 2 సినిమాలకు ఉండే క్రేజ్ గురించి తెలిసిందే. అయితే బన్నీ జీవితాన్ని మార్చిన ఆర్య, పుష్ప 1 సినిమాలకు దర్శకత్వం వహించింది డైరెక్టర్ సుకుమార్. వీరిద్దరి కాంబోలో వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించాయి. ఇవి కూడా చదవండి :తనకు పాన్ ఇండియా స్టార్ హీరోగా గుర్తింపు తెచ్చిపెట్టిన డైరెక్టర్ సుకుమార్ అంటే బన్నీకి ఎనలేని గౌరవం. ఈ విషయాన్ని ఇదివరకు పలు సందర్భాల్లో బయటపెట్టాడు. ఇప్పుడు జనవరి 11న సుకుమార్ పుట్టిన రోజు సందర్భంగా మరోసారి సుకుమార్ పై తన ప్రేమను వెల్లడించాడు. ఆయనకు బర్త్ డే విషెస్ తెలుపుతూ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "హ్యాపీ బర్త్ డే సుక్కు డార్లింగ్.. ఈరోజు నీకంటే నాకే ఎక్కువ ప్రత్యేకం ఈరోజు. ఎందుకంటే ఈరోజు నా జీవితాన్ని మార్చింది. నా జీవితంలో నువ్వు ఉండడం వల్ల నాకు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను" అంటూ సుకుమార్ పై తన ప్రేమను వ్యక్తం చేశారు. చివర్లో పుట్టినందుకు థ్యాంక్స్.. అంటూనే కాపీరైట్స్ అంటూ హీరో నవదీప్ ను ట్యా?గ్ చేశాడు. ప్రస్తుతం బన్నీ చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుండగా.. నెటిజన్స్, సినీ ప్రముఖులు ఆయనకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.డైరెక్టర్ సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన పుష్ప 1, పుష్ప 2 చిత్రాలు బాక్సాఫీస్ రికార్డ్స్ బ్రేక్ చేశాయి. ముఖ్యంగా బన్నీ జీవితంలో సుకుమార్ పాత్ర ప్రత్యేకం. హీరోగా ఆయన జీవితానికి బ్రేక్ ఇచ్చింది ఆర్య సినిమా. ఈ మూవీతో బన్నీ స్టైలీష్ స్టార్ గా యూత్ ఐకాన్ గా మారాడు. ఆ తర్వాత వచ్చిన సినిమాలన్నీ హిట్స్ కాగా.. పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారారు బన్నీ.

# ఉదయ్ కిరణ్ ఆ సినిమా చేయను అన్నాడు



టాలీవుడ్ ఇండస్ట్రీలో వెర్సటైల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ రవిబాబు. ఎన్నో చిత్రాలతో నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన వ్యక్తిగత జీవితంలోని కీలక అంశాలను వెల్లడించారు. అలాగే తన కెరీర్ లో సోగ్గాడు సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమాను రూ. 2.75 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా.. తొలి వారంలో రూ. 1.50 కోట్లు, రెండో వారంలో రూ. 70-75 లక్షలు వసూలు చేసిందని, శాటిలైట్ హక్కుల ద్వారా కూడా లాభాలు తెచ్చిపెట్టిందని అన్నారు. సోగ్గాడు చిత్రం వాస్తవానికి ఆ కాలంలో అగ్రతారలైన తరుణ్, ఉదయ్ కిరణ్, ఆర్తి అగర్వాల్‌లతో చేయాలని ప్లాన్ చేసుకున్నానని అన్నారు. సినిమా చేయడానికి తరుణ్, ఆర్తి అగర్వాల్‌లు సినిమా చేయడానికి అంగీకరించగా, ఉదయ్ కిరణ్ మాత్రం ఒప్పుకుంటానని, చేయనని పలుమార్లు తన నిర్ణయాన్ని మార్చుకున్నారని చెప్పారు. ఉదయ్ కిరణ్ మద్రాస్‌లో సినిమా చేస్తానని చెప్పడంతో, రవిబాబు సురేష్ బాబుకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అయితే, సురేష్ బాబును కలిసిన ఉదయ్ కిరణ్ అనూహ్యంగా సినిమా చేయనని చెప్పడంతో రవిబాబు, సురేష్ బాబు ఇద్దరూ ఆశ్చర్యపోయారు.దీంతో కోపంతో "నువ్వు చేయకపోతే ఏంటి, ఇంకెవరినో పెట్టి నేను చేస్తాను" అని తాను తీసుకున్న నిర్ణయమే సినిమా ఫ్లాప్ కావడానికి కారణమని అన్నారు. ఉదయ్ కిరణ్ జుగల్ హన్స్‌రాజ్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. సోగ్గాడు అసలు క్లైమాక్స్ చాలా భిన్నంగా ఉండేదని రవిబాబు చెప్పారు. కిరణ్ అని, తరుణ్ కేవలం సహాయం మాత్రమే చేశాడని చెబుతుంది. తరుణ్ కూడా ఉదయ్ కిరణ్ వద్దకే వెళ్లమని సలహా ఇస్తాడు. అయితే ఉదయ్ మధ్యలో కూర్చుని ఏడుస్తూ ఉంటుందని, చివరకు ఆమె ముందు గులాబీ పువ్వు పడుతుందని, అది ఎవరు వేసిందీ చెప్పకుండా సినిమా ముగుస్తుందని అసలు క్లైమాక్స్ వివరించారు. అయితే, ప్రిడిక్టబిలిటీ కారణంగా ఈ క్లైమాక్స్ మార్చాల్సి వచ్చిందని, అది తామంతా కలిసి చేసిన తప్పేనని రవిబాబు అంగీకరించారు. కష్టమైనా, నష్టమైనా ఉదయ్ కిరణ్‌నే ఒప్పించి ఉండాలని లేదా అసలు సినిమానే తీసి ఉండకూడదని అభిప్రాయపడ్డారు.ఉదయ్ కిరణ్, తరుణ్ ఒకే స్థాయి నటులు కావడం వల్ల వారి మధ్య ఒక అమ్మాయి ఉన్న ప్రేమకథ ఆసక్తికరంగా ఉండేదని, అయితే జుగల్ హన్స్‌రాజ్‌ను పెట్టడం వల్ల కథలో అసమతౌల్యం ఏర్పడిందని, అమ్మాయి తరుణ్‌తోనే వెళ్తుందని ప్రేక్షకులు సులువుగా ఊహించగలిగారని రవిబాబు వివరించారు.

# మన శంకరవరప్రసాద్ గారు మూవీ రివ్యూ



మన శంకరవరప్రసాద్ గారునటీనటులు: చిరంజీవి, నయనతార, వెంకటేష్, కేథరిన్ త్రెసా, సచిన్ ఖేడ్ కర్, బుల్లి రాజు, అభినవ్ గోమటం, హర్షవర్ధన్ తదితరులుఎడిటింగ్: తమ్మి రాజుసంగీతం: భీమ్స్‌సినిమా టోగ్రఫీ: సమీర్ రెడ్డికథ స్క్రీన్ ప్లే దర్శకత్వం: అనిల్ రావిపూడినిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెలకథ:శంకరవరప్రసాద్ (చిరంజీవి) ఇంటెలిజెన్స్ ఆఫీసర్. కేంద్ర మంత్రి దగ్గర సెక్యూరిటీగా ఉంటాడు. అతని భార్య శశిరేఖ (నయనతార) ఇండియాలోనే రిచెస్ట్ బిజినెస్ ఉమెన్. ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకుంటారు. కాని చిన్నచిన్న ఈగోలతో విడిపోతారు. తన పిల్లల్ని కూడా చూడలేకపోతున్నాను అని శంకరవరప్రసాద్ బాగా ఫీల్ అవుతుంటాడు. అలాంటి సమయంలో తన టీం నారాయణ (హర్షవర్ధన్), జ్వాల (కేథరిన్ త్రెసా) మరో ఇద్దరితో కలిసి పిల్లలకు దగ్గర ఇవ్వడానికి ఒక ప్లాన్ వేస్తారు. అదే సమయంలో శశిరేఖ తండ్రి మీద అటాక్ జరుగుతుంది. అది ఎవరు చేశారో తెలుసుకోవడానికి సెంట్రల్ గవర్నమెంట్ శంకర వరప్రసాద్ ను శశిరేఖ ఇంటికి సెక్యూరిటీ ఆఫీసర్ గా పంపిస్తారు. ఆ తర్వాత ఏం జరిగింది.. ఎలా విడిపోయిన భార్యాభర్తలు కలిశారు అనేది మిగిలిన కథ..కథనం:కథ కావాలి.. కథనం ఉండాలి అనుకుంటే మన శంకరవరప్రసాద్ గారు చాలా రొటీన్ గానే అనిపిస్తారు. కానీ అనిల్ రావిపూడి సినిమాలలో కథ కంటే ఎక్కువగా కథనం వేగంగా ఉంటుంది. మనోడు స్టోరీ మీద కంటే ఎంటర్టైన్మెంట్ మీద ఎక్కువ దృష్టి పెడతాడు. అందుకే సక్సెస్ రేట్ కూడా ఎక్కువగా ఉంది. నో లాజిక్.. ఓన్లీ వింటేజ్ మెగా మ్యాజిక్ కోసం అయితే మన శంకరవరప్రసాద్ గారు మనసుకి నచ్చేస్తారు. ఇప్పుడు అసలు విషయంలోకి వచ్చేద్దాం.. ఈ జనరేషన్ దర్శకులలో చిరంజీవిని ఆయన అర్థం చేసుకున్నట్టు ఎవరు అర్థం చేసుకోలేదు. పాతికేళ్లు దాటిపోయింది మెగాస్టార్ ను అలా స్క్రీన్ మీద చూసి. అన్నయ్య సినిమాలో ఇలాంటి కామెడీ టైమింగ్ చూసాము. ఆ తర్వాత ఎన్నో బ్లాక్బస్టర్స్ చిరంజీవి ఇచ్చాడు కానీ.. ఆ కామెడీ మాత్రం రాలేదు.. ఇన్నాళ్లకు ఆ లోటు అనిల్ తీర్చేశాడు. ఫస్టాఫ్ లోనే పైసా వసూల్ అయిపోయింది.. మెగా వింటేజ్ చమక్కులు.. ఆ పంచ్ డైలాగులు.. సెల్ఫ్ సెటైర్లు.. చిరంజీవికి మాత్రమే సాధ్యమైన కొన్ని మోడ్యులేషన్స్.. ఏ ఒక్కటి వదలకుండా స్క్రీన్ మీద దించేశాడు.ఇక చిరంజీవి కూడా ఎంత ఆకలి మీద ఉన్నాడో అనేది ఈ సినిమా చూస్తే అర్థమవుతుంది.. తనకు కామిక్ క్యారెక్టర్ దొరికితే ఎలా రెచ్చిపోతాడో మరోసారి ప్రూవ్ చేశాడు మెగాస్టార్. జస్ట్ టైం గ్యాప్ అంతే టైమింగ్ లో అస్సలు గ్యాప్ ఉండదని స్క్రీన్ మీద రఫ్ ఆడించాడు. ఒక్కొక్క సీనులో చిరంజీవి కామెడీ టైమింగ్ చూస్తుంటే ఘరానా మొగుడు గుర్తొచ్చింది. ఫస్టాఫ్ అయితే హిలేరియస్.. సెకండ్ హాఫ్ అక్కడక్కడ కాస్త తగినట్టు అనిపిస్తుంది కానీ చివర్లో సెట్ అయిపోయింది. వెంకటేష్ వచ్చాక స్క్రీన్ దద్దరిల్లిపోయింది. చిన్న చిన్న సీన్స్ కూడా అనిల్ రావిపూడి రాసిన దానికంటే 100 రెట్లు ఇంప్రోవైజ్ చేశాడు చిరు. సింపుల్ గా చెప్పాలంటే శంకరవరప్రసాద్ గా తన ఆకలి మొత్తం తీర్చేసుకున్నాడు బాస్. లుక్స్ పరంగా కూడా చిరంజీవి నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాడు.. హుక్ స్టెప్, మెగా విక్టరీ సాంగ్స్ విజువల్ గా అదిరిపోయాయి. చాలా సన్నివేశాలు చిరంజీవి పాత సినిమాలు నుంచి తీసుకొని రీ క్రియేట్ చేశాడు అనిల్. మరీ ముఖ్యంగా 90స్ లో వచ్చిన ఘరానా మొగుడు రిఫరెన్స్ ఎక్కువగా ఉంది. చిరంజీవి కూడా 30 ఏళ్ల తర్వాత అదే మ్యాజిక్ మళ్ళీ రిపీట్ చేశాడు. ఈ తరం దర్శకులలో ఆడవాళ్ళ సైకాలజీ అనిల్ రావిపూడి కంటే ఎవరికీ బాగా తెలియదు.. సెకండ్ హాఫ్ లో వాళ్ల సైకాలజీ మీద వచ్చే ఒక సీన్ భలే ఉంది.నటీనటులు:చిరంజీవి నటన గురించి కొత్తగా ఏం చెప్పాలి.. కానీ ఆయనకు ఎంటర్టైన్మెంట్ క్యారెక్టర్ వస్తే ఎలా స్క్రీన్ మీద నవ్వులు పూయిస్తాడు అనేది మన శంకరవరప్రసాద్ గారు మరోసారి నిరూపించింది. చిరును ఎలా వాడుకోవచ్చో ఈ సినిమా మళ్లీ చూపించింది. వెంకటేష్ ఉన్నది 20 నిమిషాలైనా కూడా అదరగొట్టాడు. నయనతార కూడా చాలా అందంగా ఉంది. కేథరిన్ త్రెసా, సచిన్ ఖేడ్ కర్, బుల్లి రాజు, అభినవ్ గోమటం, హర్షవర్ధన్ ఎవరికి వాళ్లు తమ పాత్రలకు న్యాయం చేశారు.టెక్నికల్ టీం:భీమ్స్ మ్యూజిక్ బాగుంది. పాటలు వినడానికి మాత్రమే కాదు స్క్రీన్ మీద కూడా చూడడానికి చాలా బాగున్నాయి. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ నెక్స్ట్ లెవెల్ లో ఉంది. తమ్మి రాజు ఎడిటింగ్ కూడా బాగుంది. దర్శకుడు అనిల్ రావిపూడి మరొకసారి తన రైటింగ్ పవర్ చూపించాడు. పాత కథ తీసుకున్న కూడా దాన్ని ఎంటర్టైన్మెంట్ పద్ధతిలో చెప్పే ప్రయత్నం చేశాడు. నిర్మాణ విలువలు బాగున్నాయి.పంచ్ లైన్:ఓవరాల్ గా మన శంకరవరప్రసాద్ గారు.. బాగున్నారు.. పండక్కి నవ్విస్తారు..!

# సంక్రాంతికి సినిమాల జాతర థియేటర్లు ఫుల్లు



రెండు తెలుగు రాష్ట్రాల్లో పండగ సందడి మొదలైంది. అలాగే అటు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కూడా సంక్రాంతి సినిమాల జాతర షూరు అయ్యింది. ఇప్పటికే ఈ ఫెస్టివల్ వైబ్ తీసుకువస్తూ జనవరి 9న థియేటర్లలో విడుదలైంది రాజాసాబ్. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబోలో వచ్చిన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. అలాగే ఇప్పుడు మరిన్ని సినిమాలు సైతం ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యాయి. అలాగే థియేటర్లతోపాటు ఓటీటీలోనూ పలు చిత్రాలు సందడి చేయనున్నాయి. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్ గారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వస్తున్న ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జనవరి 12న రిలీజ్ చేయనున్నారు.అలాగే ఎప్పటిలాగే మాస్ మహరాజా రవితేజ సైతం ఈ పండక్కి థియేటర్లలో ప్రేక్షకులను అలరించనున్నారు. డైరెక్టర్ కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న సినిమా భర్త మహాశయులకు విజ్ఞప్తి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటించగా.. జనవరి 13న ఈ సినిమాను అడియన్స్ ముందుకు తీసుకురానున్నారు.ఇవే కాకుండా జాతిరత్నాలు సినిమాతో స్టార్ డమ్ సొంతం చేసుకున్న నవీన్ పొలిశెట్టి సైతం ఈసారి పండక్కి అలరించనున్నారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు పాత్రలో సంక్రాంతికి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. ఆయన హీరోగా వస్తున్న సినిమా అనగనగా ఒక రాజు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు. ఇందులో మీనాక్షి చౌదరి కథనాయికగా నటించింది.అలాగే శర్వానంద్ హీరోగా నటించిన మూవీ నారీ నారీ నడుమ మురారి. ఈ సినిమాకు రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. మాజీ ప్రేయసి, ప్రస్తుత లవర్ మధ్య నలిగిపోయే యువకుడి కథలో శర్వానంద్ కనిపించనున్నారు. ఇందులో సంయుక్త, సాక్షి వైద్య నటిస్తున్నారు.

# ఆఫర్స్ తగ్గిపోవడనికి కారణం అదే.



స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు నటుడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి హిట్ అందుకున్నాడు. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేశాడు. అలాగే వరుస హిట్స్ కూడా అందుకున్నాడు వేణు. మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. అలాగే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు. ఆతర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. 2013 తర్వాత ఇండస్ట్రీకి దూరమైపోయాడు వేణు. మళ్లీ 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడు. అలాగే అతిథి అనే వెబ్ సిరీస్ లోనూ నటించి మెప్పించాడు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్గతంలో ఓ ఇంటర్వ్యూలో వేణు మాట్లాడుతూ.. హీరోగా దాదాపు 25-26 చిత్రాలలో నటించినట్లు వేణు గుర్తుచేసుకున్నారు. బస్టర్ విజయాన్ని అందుకుని, కెరీర్ ప్రారంభంలోనే మంచి జంక్షన్, పెళ్ళాం ఊరెళితే, చెప్పవే చిరుగాలి, గోపి గోపిక గోదావరి, సదా మీ సేవలో వంటి చిత్రాలతో కుటుంబ ప్రేక్షకులకు దగ్గరై, తన నటనతో వారిని ఆకట్టుకున్నానని పేర్కొన్నారు. తన విజయానికి కారణం ప్రేక్షకులేనని, మంచి కంటెంట్‌ను ఇచ్చినందువల్లే వారు ఆదరించారని వేణు అన్నారు.–

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794